నేటి దినపత్రిక
సూర్య
అన్నమయ్య
www.suryaa.com
బుధవారం | 28 మే 2025
పేజీలు 8



## శ్రీ పాలేటి గంగమ్మ చల్లని ఆశీస్సులు భక్తులపై ఎల్లవేళలా ఉండాలి

**– పసుపులేటి చలపతి,పసుపులేటి వరప్రసాద్ ఆకాంక్ష**





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** చిప్పిలి శ్రీ పాలేటి గంగమ్మ చల్లని ఆశీస్సులు భక్తులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కురువంక సర్పంచ్ పసుపు లేటి చలపతి,యువ నాయకుడు పసుపులేటి వరప్రసాద్ కితాబునిచ్చారు.మంగళవారం అమ్మవారికి నిర్వహించిన అభిషేకానికి ఉభయదారులుగా బోనాల ఉమేష్,రాజోల్ల రవి కుమార్, జంగాల ఆనంద్ కుమార్,మధుసూదన్ రెడ్డి కుటుంబాలు వ్యవహరించాయి.ఇందులో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి,విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పసుపులేటి చలపతి,పసుపులేటి వరప్రసాద్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిప్పిలి గ్రామ దేవతగా,కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పాలేటి గంగమ్మ ప్రసిద్ధిగాం చాం న్నారు.ప్రతిరోజు చిప్పిలి గ్రామస్తులు అమ్మవారికి ఎంతో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసా దాలు,అన్నప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు విశ్వనాథరెడ్డి,మాజీ సైనికులు శివారెడ్డి, మల్లికార్జున రెడ్డి,రజని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిన తెదేపా నేతలు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 42సంవత్సరాల మహా ప్రస్థానంలో మొట్ట మొదటి సారిగా కడప గడపలో నిర్వహి స్తున్న మహానాడు తొలిరోజు పండుగకు సుండుపల్లె మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళారు.మంగళ వారం ఉదయమే పలువురు నాయకులు కార్యకర్తలు తమ పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి ఉత్సాహంగా ఉల్లాసంగా పరుగులు తీశారు తెలుగుదేశం పార్టీ సుండుపల్లె మండల శాఖ అధ్యక్షులు కళ్లే రెడ్డెప్ప,పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు,మండల క్లస్టర్ ఇంచార్జి శివకుమార్ నాయుడు లు వేర్వేరు గాప్రత్యేక వాహనాల్లో వెళ్ళారు. తెలుగు దేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాలేపాటి శివరామ్ నాయుడు,తెలుగు యువత అధ్యక్షులు సురేష్‌నాయుడు,నాయకులు మాజీ ఎంపిటీసీ మోహన్ బాబు,అధికార ప్రతినిధి కిరణ్ నాయుడు, సుండు పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బ రామ,నాయకులు మస్తాన్ బాబు,నాగార్జున, ఇమ్రాన్, చంద్ర శేఖర్ రాజు,నాగార్జున,చంద్ర శేఖర్ రాజు, నాగార్జున పలువురు కార్యకర్తలు మహానాడుకు వెళ్ళారు.మనకు దగ్గరగా జరుగుతున్న మహానాడు ప్రాంగణానికి వెళ్లిన సుండుపల్లె మండల నాయకులు అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు.



# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

**– ఉపాధిహామీ పథక సంచాలకులు వెంకటరత్నం**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఉపాధిహామీ పథక సంచాలకులు వెంకటరత్నం పేర్కొ న్నారు. మంగళవారం మండలంలోని ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్య మండలం టార్గెట్ 1370 పెంచాలని సూచించారు.1200 మంది కూలీలు పనిచేస్తున్నారని,పశుగ్రాసం కింద ఎస్టిమేషన్ వేసి శాంక్షన్ తీసుకోవా లన్నారు.హార్టికల్చర్ రైతు లందరికీ పండ్ల తోటల పెంపకంలో 200 ఎకరాలు మండలానికి టార్గెట్ ఇవ్వడం జరిగింది.ఇవి పది రోజుల్లో ఎస్టిమేషన్ వేసి సాంక్షన్ తీసుకోవాల న్నారు.మండలంలో 225 కంపోస్ట్ సాంక్షన్ వచ్చాయి అవి కూడా చేయాలని సూచించారు.యోగంద్రా యాపులో కూలీలను రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు.ముఖ్యంగా పాంపాండ్స్ మే నెల ఆఖరికి 263 టార్గెట్ ఉన్నవి అవి కూడా చేయాలని సూచించారు. ఇప్పటివరకు 185 మాత్రమే కంప్లీట్ చేశారని,తొందరగా కంప్లీట్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో క్లస్టర్ ఏపీడి నందకుమార్ రెడ్డి,క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ బాబాజీ,ఏపీఓ వెంకటేష్ టెక్నికల్ అసిస్టెంట్స్,ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## నేడు మండలంలో యోగంద్ర శిక్షణ కార్యక్రమము

**– ఎంపీడీవో రాధాకృష్ణ**

**నందలూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం బుధవారం (28-05-25) నంద లూరు మండలం లోని శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయం నందు మండల స్థాయి అధికారులకు,గ్రామపంచాయతీ కార్యదర్శు లకు, సచివాలయం ఉద్యోగులకు మరియు ప్రజలకు యోగాంధ్ర శిక్షణ కార్యక్రమము నిర్వహించబడుతుంది అని ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక అధికారి తప్పని సరిగా హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ చే ఆసనాలు వేయడానికి సరిపడ్డ దుస్తులు ధరించి మ్యాట్‌ను తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ప్రతి అధికారులు తప్పని సరిగాహాజరుకావలెను లేనిపక్షంలో వారికి తమశాఖపరమైనచర్యలుతీసుకోబ డును అని కలెక్టర్ ఆదేశించారు అని ఆయన అన్నారు.

## జగనన్న గోరుముద్ద మెనూ తొలగించిన అధికారులు

**సూర్య దినపత్రిక వార్తకు స్పందన**

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల విద్యాశాఖ అధి కారులు తీరుపై ప్రశంసలు వస్తున్నాయి పోలోపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మధ్యాహ్నం భోజనం పథకం మెనూ జగనన్న గోరుముద్ద మాజీ ముఖ్య మంత్రిపై అంత ప్రేమ ఎందుకు అన్న శీర్షిక వార్త ప్రచురితమైనవిషయం పాఠకులకు విధితమే తక్షణమే స్పందించిన అధికారులు జగనన్నగోరూముద్దమెనూ పూర్తిగా తొలగిం చి ఆ ప్రదేశంలో డొక్కా సీతమ్మ పేరుతో ఏర్పాటుచేయడంజరిగిందితక్షణమే స్పందిం చిన అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు సూర్య దినపత్రిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మండలంలో ముందంజలో ఉందని కొనియాడారు



# ఇంటి స్థలాలు,వడ్డీ ఆశచూపి అమాయకులకి టోకరా

**– 30 మంది వద్ద రూ.3 కోట్లకిపైగా స్వాహా – డబ్బులు అడిగితే బెదిరింపులు,వేధింపులకు పాల్పడుతున్నారు – న్యాయం చేయాలని సబ్ కలెక్టరుకి బాధితులు విన్నపం**





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో వివిధ ప్రదేశాలలో నివాసం వుండే సుజాత, గౌరీ,నాగమణి, నాగరత్న,పెరవలి నళిని,పద్మప్రియ, లావణ్య, సునీల్ తదితరులు సామూహంగా ఏర్పడి ఒంటరిగా వున్న మహిళలను గుర్తించి అన్ని విషయాలు తెలుసుకొని ఒక్కొక్కరుగా వచ్చి వారితో స్నేహంగా వుండి తమ ఆర్థిక పరిస్థితులను పూర్తిగా తెలుసుకొని ఇంటి స్థలాలు,వడ్డీ ఆశ చూపి తమ వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని మోసం చేశారని పలువురు బాధితులు మంగళవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో రాఘవేంద్ర రావుకి ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు.ఇందులో అనురాధ,సుగుణ,సుజాత, శ్రీదేవి,దేవి,నజీనా,ఖాదర్ వలి, భారతి,నవీన్,సరోజమ్మ,లక్ష్మి,ఏకాంబర రెడ్డి,ధనుంజయ, సరస్వతి, సునీతలు బాధితులు వున్నారు.వీరందరు సబ్ కలెక్టర్ దృష్టికి తమకు జరిగిన అన్యాయంపైన విచారించి న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు చేసిన మోసాలపైన కోర్టులో కేసులు వేసి,అన్నమయ్యజిల్లాఎస్పీ,మదనపల్లె డీఎస్పీలకు పిర్యాదు చేశామనిఅయినవారుకేసులు,పిర్యాదులువాపసు తీసు కోవాలని ఒత్తిడి తీసుకు రావడంతోపాటు బెదిరిం పులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 3 కోట్ల 50 లక్షల రూపాయలు వరకు అందరి వద్ద తీసుకొని ఇవ్వకుండా,చెల్లించలేమని చేతనైంది చేసుకో మని,మాకు రాజకీయంగా నాయకులు అండదం డలు ఉన్నాయని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు బాధితులు వాపోయారు.ఎక్కువమాట్లాడితేఅధిక వడ్డీలు తీసుకుంటు న్నారనిమాపైనేఎదురు కేసులు పెడతామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు.కొందరికి వివిధ బ్యాంకు చెక్కులు ప్రామిసరీ నోట్లు ఇచ్చి డబ్బు తీసుకోవడం జరి గిందని అయితే చెల్లించమని అడిగినప్పుడల్లా కాలయా పన తప్ప ఇచ్చింది లేదన్నారు.దీంతో ఓపిక నశించి మాకు ఇచ్చిన చెక్కులను ప్రామీసరీనోట్లనుఅందరూకలిసికోర్టులోకేసులను వేశామ న్నారు.దీనిపై సమగ్ర విచారణ జరిపించి తగిన న్యాయం చేయవలసినదిగావిజ్ఞప్తిచేశారు.దీనిపై మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషాజోక్యం చేసుకొని న్యాయం చేయాలన్నారు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రివర్యా మిషనరీ ఆస్తులను కాపాడండి

## రెండు గ్రూపుల వాళ్లు మోసగాళ్లే : రైల్వే కోడూరు క్రైస్తవులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్ఏఎల్సి మిషనరీ ఆస్తులను రెండు గ్రూపుల వారు అమ్ముకొని సోమ్ము చేసుకుంటున్నారని వీరి నుండి కోడూరు పట్టణంలోని మిషనరీ ఆస్తులను కాపాడాలని రైల్వే కోడూరులోని చర్చి సంఘ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొంతమంది క్రైస్తవులు మాట్లాడుతూ అప్పటి మిషనరీలు ఆస్తులను కూడ పెట్టి నిరుపేదలకు అప్పజెప్పి వెళ్లారని అయితే నెల్లూరు గూడూరు తదితర ప్రాంతాల్లో ఉన్న సంఘ పెద్దలమని చెప్పుకుంటున్న ముసుగు దొంగలు ఇప్పటికే కోడూరు ప్రాంతంలో ఉన్న మిషనరీ ఆస్తులను కూటి నీళ్లకు అమ్ముకొని సొంతం చేసుకున్నారని వారు అన్నారు. ముఖ్యంగా చర్చి క్యాంపస్‌లో ఉన్న మిషనరీ బంగ్లాను ఏదో ఒక రూపంలో కాజేయాలనే దురుద్దేశంతో కొంతమంది అర్హత లేని వ్యక్తులకు అప్పజెప్పి పలు రకాల నగదును సొమ్ము చేసుకోవాలని తనతో కొంతమంది రియల్ టర్లతో కుమ్మక్కయి ఆస్తులపై కన్ను వేశారని వీటిపై ఎవరైనా కన్నులు వేస్తే చూస్తూ ఊరుకోమని, ఇప్పటికే రైల్వేకోడూరు ప్రాంతంలో ఉన్న క్రిస్టియన్స్ అంతా ఏకతాటిపై కొచ్చి ఉద్యమాలను కూడా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రస్తుతం కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి కొంతమంది క్రైస్తవులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్‌కువినతిపత్రాలనుఅందజేస్తున్నారు.కేవలం నకిలీ డాక్యుమెంట్స్ ను చిత్రీకరించి ఆస్తులు మావి అని అంటూ లేనిపోని పుకార్లు పుట్టించిఆస్తులనుకాజేయాలనికొంతమంది పనిచేస్తున్నారని అటువంటి వారిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చొరవ చూపి బ్రిటిష్ కాలంనాటిఆస్తులనుకాపాడాలనికోడూరు క్రైస్తవులు వేడుకుంటున్నారు.

# “ఛలో సంగమేశ్వరం” పోస్టర్లు ఆవిష్కరణ




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మార్కెట్ యార్డ్ ఆవరణంలో మంగళవారం హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా. ఏపీ, తెలంగాణ విజిలెన్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో మే 31న సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కొరకు సంగమేశ్వరం వద్ద నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు రాయలసీమ నుంచి జనసమీకరణలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా. ఏపీ తెలంగాణ విజిలెన్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ అంటే అమరావతి, పోలవరం మాత్రమే కాదు ఏపీ అంటే “అందరి ప్రదేశ్ “అనే నినాదంతో సంగమేశ్వరం వద్ద రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించే భారీ బహిరంగ సభకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలియజేశారు.అదే విదంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కూడా రాయలసీమ నిర్లక్ష్యానికి గురైందని, విద్య,వైద్యం,వ్యవసాయం, పరిశ్రమలు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాలలో కూడా కోస్తా ప్రాంతంకంటే చాలా వెనక పడిందని,ఇది గత పాలకుల నిర్లక్ష్యమేనని స్పష్టంగా అర్థం అవుతోందన్నారు.రాయలసీమ నుండి ఎంతో మంది పెద్ద పెద్ద నాయకులు ఉన్నా కోస్తాతో పోల్చుకుంటే మనకు చేసింది మాత్రం శూన్యం అని అన్నారు.అందుకే మాది రాజకీయ పార్టీ కాకపోయినా రాయలసీమ అభివృద్ధికి పాటుపడే ఎవ్వరికైనా పార్టీలకతీతంగా మా మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎం. సదాశివప్ప, బుద్దల చంద్రశేఖర్ రెడ్డి,కోటిరెడ్డి రమణా రెడ్డి, రాము,నరసింహా రెడ్డి, రెడ్డి మల్లప్ప, రైతులు సుబ్బయ్య,ఈశ్వరప్ప, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో రీ-ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్ అంశంపై అవగాహన

## - ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అరవింద్






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులకు రీ-ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండుపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ అరవింద్ నూతలపాటి,ప్రఖ్యాత కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ వ్యక్తిత్వ వికాసం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి వ్యక్తిగత పెరుగుదల మరియు భావోద్వేగ శ్రేయస్సును పెంపొందించేలా ఉండాలని,ప్రతి ఒక్కరికి తమ లక్ష్యం ఎంతో ముఖ్యమని,దానిని సాధించడానికి కృషిచేయాల న్నారు.డాక్టర్ అరవింద్ విద్యార్థి జీవితంలో మనస్తత్వ పరివర్తన యొక్క ప్రాముఖ్యతను, యువ అభ్యాసకులు వ్యక్తిగత మరియు విద్యా సవాళ్లను అధిగమించడానికి సానుకూల ఆలోచన,స్వీయ-క్రమశిక్షణ మరియు భావోద్వేగ మేధస్సును పెంపొందించుకునేలా ఆయన ప్రోత్సహించారు. ప్రతికూల ఆలోచనా విధానాలను తిరిగి రూపొందించ డానికి, ఒత్తిడిని నిర్వహించడానికి స్థితిస్థాపకతను పెంపొందించడానికి పద్ధతులపై ఆయన విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.మన ఆలోచనా విధానం,మన భావనలు,మన ప్రవర్తన మన నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.వ్యక్తిత్వ వికాసం మనజీవితంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, మనకు మంచి సంబంధాలను ఏర్పరచుకోవడానికి,ఉద్యోగంలో రాణించడా నికి మన లక్ష్యాలనుసాధించడానికిసహాయపడుతుందన్నారు.విద్యా ర్థులు ఏదైనా నిర్ణయాలుతీసుకునేటప్పుడుజాగ్రత్తగాతీసుకోవాలని, కార్పొరేట్ వ్యవస్థలోకావచ్చు,పోటీ ప్రపంచంలో కావచ్చు,మనం తీసుకునేప్రతి నిర్ణయం మనల్నిఅధఃపాతాళంలోకో,ఆకాశపు అంచులవరకో తీసుకెళ్లే అవకాశంఉందన్నారు.వారిభవిష్యత్తుకు కూడా ఇది చాలా అవసర మన్నారు. విద్యార్థులు ఉద్యోగాలకు వెళ్లాలా, హయ్యర్ ఎడ్యుకేషన్ కు వెళ్లాలా అనేది కూడా వారి నిర్ణయంపై ఆధారపడి ఉం టుందని, కావునమన ఆలోచనలుచాలాముఖ్యమనిఆయనఅన్నారు.ఈ కార్యక్ర మంలో విద్యార్థులు, అధ్యాపకులు ఫస్ట్ ఇయర్ కో - ఆర్డినేటర్స్ చంద్రమోహన్, సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ యూ.విజయ లక్ష్మి పాల్గొన్నారు.

# భారతదేశ అభివృద్ధికి మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సేవలు అమోఘం

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు,దేశాభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ నేతలు కొనియాడారు.తొలి ప్రధానిగా భారతదేశానికి నెహ్రూ విశేషమైన సేవలు అందించారన్నారు. వ్యవసాయ, పారిశ్రామ రంగాలకు అభివృద్ధికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు.నెహ్రూ నివాళుల ర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్,మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు రెడ్డి సాహెబ్,మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.కె.బాషా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మహబూబ్ పీర్, మైనార్టీ సెల్ ఎస్టేట్ వైస్ చైర్మన్ మహమ్మద్ షరీఫ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

# కడప జిల్లా పేరు మార్చడం శుభపరిణామం ,హర్షనీయం

## పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్ న్యూస్:** వైయస్సార్ కడప జిల్లాను కడప జిల్లాగా మార్చడం శుభ పరిణామం హర్శనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వైఎస్సార్ జిల్లా ను వైయస్సార్ కడప జిల్లాగా మార్చడం చాలా మంచి పరిణామం అని, ఎందుకంటేకలియుగదైవం శ్రీ వేంక టేశ్వరుడి సన్నిధికి చేరడానికి తొలిగడప కడపకు ఉన్నచారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం పట్ల కనీస అవగాహన లేని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్ల పిచ్చితో జిల్లా పేరును ‘వైఎస్సార్’ జిల్లాగా మార్చి చేసిన తప్పును సరిదిద్దాల్సిందిగా బిజెపి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రిసత్య కుమార్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నం. 170తో వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్కడపజిల్లాగా మార్పు చేసిందని అన్నారుదీనికి కూటమి ప్రవృత్తానికి ముఖ్యంగా రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్ర బాబు నాయుడుకిప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు.

# గ్రామాలలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

## - ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరామ రామాంజనేయులు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని నిమ్మనపల్లి మండలం,రాచవేటివారి పల్లి పంచాయతీ, హరిజనవాడలో మంగళవారం జనసేన సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతంచేస్తానని,హరిజనవాడలో సుమారు100కుటుంబాలకుపైగాసభ్యత్వం నమోదు చేసుకున్నారని,పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ముఖ్య లక్షణాన్ని ఆయన వ్యక్తం చేశారు.జనసేన సభ్యత్వం కిట్ల ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు.జనసైనికులు,వీర మహిళలసంక్షేమానికిజనసేన అధినేత, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అధిక ప్రాధాన్యత నిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాచవేటివారి పల్లి జనసేన నాయ కులు, వీర మహిళలు, కార్యకర్తలు,ప్రజలు మదనపల్లి నియోజకవర్గ జనసేన నాయ కులు జగదీష్‌బాబు,నాయనిలీలాకర్, గురుప్రసాద్, నాగరాజు, శంకర్,అమరనాథ్, కదిరప్ప, ఆదెన్న,దినకర్ బాబు,వెంకటరమణ, హర్ష, సోను,నవాజ్, సత్య తదితరులు పాల్గొన్నారు.



# కడపలో జరుగుతున్న మహానాడులో మొదటిరోజు పాల్గొన్న అన్నమయ్య జిల్లా నేతలు
















# కడపలో జరుగుతున్న మహానాడులో మొదటిరోజు పాల్గొన్న అన్నమయ్యజిల్లా నేతలు
































సూర్య
www.suryaa.com
బుధవారం
28 మే 2025

## చైతన్య స్వచ్ఛంధ సంస్థలో మాతారమాబాయి వర్ధంతి




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవతా నగర్ నాలుగవ నెంబర్ రోడ్డు నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో మాత రమాబాయి 90వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి చిన్నారులు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ అవని కన్న అంబేద్కర్ ఆలోచనకు అర్ధాంగి అంటే నిజమైన నిర్వచనం నీవే తల్లి.జ్ఞాన అన్వేషణ కోసం,ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని ఆ మహనీయుడు సాగించిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను నేడు గర్భస్థ శిశువు నుంచి వృద్ధాప్య పింఛన్లు మంజూరు వరకు ఇలా చెబుతూపోతే భారతదేశ వ్యాప్తంగా ఉన్న నాస్తిక సమాజం నుంచి ఉన్న మూఢనమ్మకం అనే ప్రమాదం నుంచి ఎన్నో బానిస సంకెళ్ల వేసుకుని ఉన్న సమయంలో ఈ దారిద్ర్య నిర్మూలన కోసం జీవితాలను తృణప్రాయం చేసిన దంపతులు వీరు.మాకు అంబేద్కర్ వేరు కాదు,మీరు వేరు కాదు.మీ యొక్క త్యాగము చరిత్రలో సువర్ణ అక్షరమాల.భర్త యొక్క సామాజిక న్యాయ పోరాటానికి కుడి భుజంగా నిలబడి సంస్థ మానవ జాతి,ప్రాణకోటి రక్షణ వలయం కోసం,వెలుగు కోసం,అమరుడైన అంబేద్కర్ మాతా రమాబాయి మీ యొక్క పాదాలకు కన్నీటి నివాళులు,మీ జీవితం నాకెంత స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు రమాబాయి పాటలు పాడి ఆమెకు నివాళులర్పించారు.

## పొగాకు తంబాకు తాగుడుకు బానిస క్యాన్సర్ వ్యాధులపై అవగాహన



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట గ్రామ సచివాలయం నందు మంగళవారం సాయంత్రం పొగాకు తమ్మాకు తాగుడుకు బానిస అయిన వారికి రిమ్స్ హాస్పిటల్ కడప నందు ప్రత్యేక శిక్షణ ద్వారా అవగాహన కల్పించి క్యాన్సర్ మహమ్మారి నుండి కాపాడుకోవాల్సినదిగా హాస్పిటల్ ట్రైనర్ శ్రీవాణి యువకులకు వృద్ధులకు మహిళలకు ఒంటిమిట్ట గ్రామ సచివాలయం నందు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి సుధాకర్ చేతుల మీదగా పోస్టర్ ఆవిష్కరించడమైనది ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం అయినది.

## పారిశుధ్యం పనులు పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి సుధాకర్

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట బస్టాండ్ వద్ద జరుగుతున్న పారిశుద్ధ పనులను మంగళవారం పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పరిశీలించారు ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ కాలువల లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు వర్షాలు వస్తున్నాయి కాబట్టి ఎక్కడ మురికి నీరు నిలువ లేకుండా చూడాలన్నారు అవసరమైన చోట బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలన్నారు శుభ్రం చేసిన చెత్తాచెదారాన్ని చెత్త కేంద్రానికి తరలించాలి అన్నారు ఈ కార్యక్రమంలోగ్రీన్అంబాసిడర్లు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పిఎం రిలీఫ్ ఫండ్



**కలికిరి మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి చేతులమీదుగా ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసినట్లు వైఎస్ఆర్సిపిమైనార్టీయువ నాయకుడు మండల ఉపాధ్యక్షుడు వేంపల్లి బావాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలికిరి మండలం మేడికుర్తి గ్రామం ఆసాది వారి పల్లికి చెందిన టి నాగార్జున భార్యఅయినటిసంధ్యఅనారోగ్యంతోబాధపడుతూఆపరేషన్ చేసుకున్నందు వలన,రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సహకారం, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారం తో, ప్రధానమంత్రిరిలీఫ్ఫండ్మంజూరయిందనితెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు వేంపల్లి ఫయాజ్, మండల దూదేకుల సంఘం అధ్యక్షుడు నజీర్ భాష, యాసన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌక దుకాణాల్లో తూనికల శాఖ తనిఖీలు

**కలికిరి మేజర్ న్యూస్:** మండలంలోని 34 చౌక దుకాణాల నందు ప్రభుత్వఆదేశాలమేరకు తూనికల ప్రామాణికల ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, ఈపాస్‌మిషన్లు తూనికల యంత్రాలను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండియు వాహనాలు రద్దుచేసి రేషన్ షాపుల వద్ద డీలర్ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అందులో భాగంగానే తూనికల ప్రామాణికాల మిషన్లను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం సివిల్ డి టి విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ఫోటోలు అప్లోడ్ చేసి ప్రతి రేషన్ షాప్ ను సర్వే చేసి పంపినట్లు తెలిపారు. జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాప్ వద్దనే బియ్యం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు అందులో భాగంగానే సర్వేలు చేయడం జరిగిందని ప్రతి రేషన్ డీలరు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాప్ నందు బియ్యం పంపిణీ చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



## ఫ్యాక్టరీల యాజమాన్యం సిండికేట్‌లా ఏర్పడిందని మామిడి రైతులు ఆవేదన



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో మామిడి రైతులు మామిడి కాయలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.రైల్వే కోడూరు మండలంలో మైసూరా వారిపల్లి పంచాయతీ వద్ద ఉన్న మామిడి కాయల మార్కెట్ యార్డు వద్ద రైతులు వ్యాపారస్తులతో సమావేశమై మామిడి కాయల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం సమావేశాన్ని నిర్వహించారు.జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గించారని ఆరోపించారు.రైతులు అప్పులు చేసి మామిడి కాయలు పండిస్తే వాటికి సరియైన గిట్టుబాటు ధర లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రైతుల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని మామిడి రైతులు భారీగా పాల్గొన్నారు.

## మే 31న రాయచోటిలో జరుగుతున్న జిల్లా సమగ్రాభివృద్ధి సదస్సు విజయవంతం చేద్దాం




**పీలేరు మేజర్ న్యూస్ :** వెనుకబడిన అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని, హంద్రీనీవా , గాలేరు -నగిరి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ డిమాండ్‌చేశారు.మే31నరాయచోటిలోజరుగుతున్నజిల్లా సమగ్రాభివృద్ధి సదస్సు విజయవంతం చేద్దామని మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి చెందాలంటే నిధులు కేటాయించాలన్నారు. నిధులు రాబట్టేందుకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. అభివృద్ధిని విస్మరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందిస్తామని వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వాగ్దానాలు అమలు కావడం లేదన్నారు.పైగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని ప్రజల పైన పన్నుల భారం తప్పదని పరోక్షంగా ప్రజలకు ఇబ్బందులు పెట్టే విధంగా ప్రజలపై అనేక పన్నులు వేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగుతున్నారన్నారు.విభజించిన అన్నమయ్య జిల్లాలో లభించే ఖనిజ నిక్షేపాల ద్వారా పరిశ్రమల స్థాపన చెయ్యడానికి పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు . అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి నాలుగు సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం ఆలోచన చేయలేదని విమర్శించారు. మదనపల్లి ప్రాంతంలో హంద్రీ-నీవా కాలవ పనులు ఎక్కడ వేసిన గొంగలి అన్న చందంగా ఉంది. రాష్ట్రంలోనేఅత్యంతతీవ్రంగా నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న ప్రాంతమైన మదనపల్లి వాసులకు తాగడానికి నీరు అందించాలని నిర్మిస్తున్న చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పూర్తి కావడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గాలేరు- నగిరి కాలువ పనులు మూడు దశాబ్దాలు పూర్తి అవుతున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యంతో నిధులు కేటాయించకుండా పనులు ఆగిపోయాయని వారు ఆరోపించారు. కడప-బెంగళూరు రైల్వే లైన్ పనులు పూర్తిగా అవడానికి తగిన నిధులు కేటాయించాలని, అన్నమయ్య జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసిఉపాధిఅవకాశాలు కల్పించాలని జిల్లాలో వలసలు నివారించాలని డిమాండ్‌చేశారు.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, యశోదా, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గండబోయినపల్లి సత్యమ్మ తల్లి గంగ జాతర



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం మండలంలోని గండ బోయినపల్లి కోటలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన శ్రీ సత్యమ్మ తల్లి గంగ జాతర మే 25, 26 తేదీలలో (ఆదివారం, సోమవారం) భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ జాతరలో వేలాది మంది భక్తులు దూరదూరాల నుంచి హాజరై, అమ్మవారిని దర్శించుకొని శ్రీ సత్యమ్మ తల్లి కృపకు పాత్రులయ్యారు.జాతర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఆలయ కమిటీ ధర్మకర్త పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ "ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడంలో తోడ్పడిన ప్రతి ఒక్కరికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాప్రతినిధులు,గ్రామప్రజలు,భక్తులు, ప్రముఖులు, ప్రభుత్వాధికా రులు, కళాకారులు, ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాం," అని తెలిపారు.కడపలో జరగనున్న మినీ మహానాడు ఏర్పాట్లలో జన సేకరణ బాధ్యతలు నిర్వహిస్తూ బిజీగా ఉన్నప్పటికీ, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమయం కేటాయించి అమ్మవారిని దర్శించుకోవడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడునిరంజన్‌రెడ్డికికూడాకృతజ్ఞతలు తెలిపారు.జాతర అనంతరం మంగళవారం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ%"జాతర విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి పాత్ర అమూల్యమైనది. మీరు అందించిన సహకారం మాకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. మీకు, మీ కుటుంబ సభ్యులకుశ్రీ సత్యమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం," అని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డిసంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలయ ధర్మకర్త పులి సత్యనారాయణ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులుప్రభాకర్‌రెడ్డి,చక్రపాణి, అమర్నాథ్ రెడ్డి, ఎన్. సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గుర్రప్ప, ఓబుల్ రెడ్డి, రమేష్ బాబు, శేఖర్, హరి, ఇతర గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగాంధ్ర క్యాంపియన్ విజయవంతం చేయండి




**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలిమండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణములో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగాంధ్రక్యాంపియన్ కార్యక్రమము జరుగుతుంది అధికారులుకచ్చితంగాపాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎంపీడీవో మోహన్ కోరారు మంగళవారం సాయంత్రం ఆయన ప్రత్యేకంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది వీఆర్ఏలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రపంచానికి భారతదేశంఅందించిన అద్భుతమైన ఆరోగ్యకరమైన ఆయుధం యోగ కేంద్రరాష్ట్రప్రభుత్వాలుసంయుక్తంగా యోగ ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయాలని నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు భారతదేశంలో గానీ ఆంధ్రప్రదేశ్లో గాని ప్రతి పౌరుడు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలన్నదే ప్రభుత్వాల సంకల్పం ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్సుబ్బరాయుడుఅటెండర్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ముగిసిన చిన్నక్కమ్మ,పెద్దక్కమ్మ జాతర మహోత్సవం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండలంమడితాడుగ్రామపంచాయతీలోశ్రీశ్రీశ్రీ చిన్నక్కమ్మ, పెద్దక్కమ్మ మడితాడమ్మ అమ్మ వార్ల జాతర పురస్కరించుకుని భక్తులందరూ మొక్కులు చెల్లించుకునేందుకు బోనాలు సమర్పణలో వివిధ రకాల రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో చాందని బండ్లుచెక్కభజనలు కోలాటాలుడిజెలుడప్పులువాయిద్యాలు బాణసం చాలు పలు రకాల సాంస్కృతికకార్యక్రమాలతోఅంగరంగవైభవంగా జాతర మహోత్సవం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు కార్యనిర్వాహకులు స్థానికులు గ్రామస్థులు గ్రామపెద్దలు ప్రజాప్రతినిధులు జనసైనికులు కూటమి శ్రేణులు రాజకీయ నాయకులు పలువురు ప్రముఖులు చుట్టుపక్కల గ్రామాల వారు వివిధ ప్రాంతాలనుండిఅమ్మవారి భక్తులు భారీగా తరలివచ్చి అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి జాతర మహోత్సవాన్ని ఆనందంగా తిలకించారు.

# యోగాంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి





**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణలో భాగంగా సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధ వారం నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ సుధాకర రెడ్డి సూచించారు. మంగళ వారం సుండుపల్లె మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో అంగన్ వాడి కార్యకర్తలు,వైద్య సిబ్బంది, సచివాలయాల అధికారులు సిబ్బంది కి మంగళ వారం ఉదయం 8 గంటల నుంచి 12.30గంటల వరకు రెండు సేషన్లుగా మాస్టర్ ట్రైనర్ రాధారాణి యోగాలో అవగాహన తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆసనాలు, ధ్యానం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ కపాల బాతి, నాడి శోధన ప్రాణాయామం, శీతలి ప్రాణాయామం, నిలబడి,కూర్చుని, బోర్లా, వెల్లకిలా పడుకుని వేసే ఆసనాలు తాడాసన,వృక్షాషణ,బద్రాషణ, వక్రసన,సలభాషణ, సేతు బంధాషణ, పవన ముక్తాసన వంటి ఆసనలపై శిక్షణ ఇస్తూ వాటి ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను మాస్టర్ ట్రైనర్ రాధారాణి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుధాకర రెడ్డి మాట్లాడుతూ జూన్ 21న నిర్వహించ బోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఏర్పాటు చేసిన యోగా శిక్షణా కార్యక్రమాలు అక్కడే వదలి వేయకుండా ఇళ్ల వద్ద ప్రతి రోజు చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న యోగా శిక్షణ కు అన్ని శాఖల అధికారులు సిబ్బందిహాజరయి తమ గ్రామాలలో పౌరులకు యోగా పై అవగాహన కల్పించాలని తెలిపారు.యోగా శిక్షణలో ఎం ఈ ఓ రవీంద్ర నాయక్,పంచాయతీ సచివాలయా ల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమానికి బయలుదేరిన నాయకులు కార్యకర్తలు కస్తూరి మాచినేని విశ్వేశ్వర నాయుడు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు కన్నుల పండుగ లాంటిది మహానాడు శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ వాహనాలతో తరలి వెళ్లిన కస్తూరి, పారిశ్రామికవేత మాచినేని విశ్వేశ్వర నాయుడు మంగళవారం నాడు ప్రతి ఏటా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త కన్నుల పండుగ లాంటి అత్యంత అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న మహానాడు కార్యక్రమానికి చలో కడప లో భాగంగా మొదటిగా చిట్వేలి పట్టణంలోని మూల రోడ్డు వద్ద ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ వాహనాలతో బయలుదేరిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరివిశ్వనాధనాయుడు.ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాధ నాయుడుతో పాటు రైల్వే కోడూరునియోజకవర్గంలోనిఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగినది.



# ఘనంగా యోగా డే



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపం నందు మంగళవారం ఎంపీడీవో సిహెచ్ నాగార్జున రావు ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ ఆంధ్ర 20 25 లో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు యోగ అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూయోగాద్వారామానసిక ఉల్లాసం తోశారీరక ప్రశాంతత పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రాణాయామం చేసి సంబంధిత ఇబ్బందికి ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు మండల శాఖ అధికారులు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలి బలవన్మరణం



**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం బైపాస్ రోడ్ సమీపంలో తన ఇంట్లో మంగళ వారంరమావత్ సుంక నాయక్ అనే (40) అనే వలస కూలి ఊరి వేసుకొని బలవన్మరణం పొందాడు. మృతుడు స్వగ్రామం హరికేరి తాండ ఆలూరు మండలం కర్నూలు జిల్లా కాగా కూలి పనుల కోసం కుటుంబం తో కలిసి రాజంపేటలో నివాసం ఉంటున్నాడు.మృత దేహాన్ని పంచనామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మృతికి గల కారణాలు తెలియ రావలసి వుంది.

# మొదటి రోజు మహానాడు గ్రాండ్ సక్సెస్

**ప్రతి తెలుగు తమ్ముడు గర్వించేలా మహానాడు - కడప మహానాడుతో పసుపుమయం కాబోతున్న రాయలసీమ - చమర్తి జగన్ మోహన్ రాజు**





**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ :** ప్రతి తెలుగు తమ్ముడు గర్వించేలా టిడిపి పండుగ మహానాడు మొదటి రోజు గ్రాండ్ సక్సెస్ అయ్యిందని రాజంపేట టీడీపీ నియోజవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం మహానాడులో భాగంగా మొదటి రోజు జరిగిన కార్యక్రమాలు శ్రేణులను అమితంగా ఆకట్టుకున్నాయనీ,2 వ రోజు ,3 వ రోజు జరిగే కార్యక్రమాలతో కడపలో జరిగే మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని, రెండవ రోజు మహానేతకు నివాళులర్పిస్తూ ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి వైపు ఎలా నడిపించాలో దిశా నిర్దేశం చేస్తారని, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రత్యేకగానిలుస్తున్నతెలుగుదేశంపార్టీమహానాడులో చేసే తీర్మానాలతో తెలుగుజాతి భవిష్యత్తుకు బాటలు వేయబోతున్నారని, మూడవ రోజు లక్షలాదిమంది ప్రజలతో పసుపు సైన్యం సత్తాన్ని ప్రపంచానికి చాట బోతున్నామనిఆయనతెలియజేశారు.మహానాడుసందర్భంగా జగన్మోహన్ రాజు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సందడి చేశారు.






# మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు...



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి మొదటి రోజు టిడిపి కుటుంబ సభ్యులు, మహిళా సమైక్య సభ్యులు, ఎన్టీఆర్, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు జన తరంగమై పెద్ద ఎత్తున తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు.ఆయన తంబళ్ల పల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు తోపాటు ఆరు మండలాల నుండి మండలస్థాయినాయకులు,క్లస్టర్ ఇంచార్జిలు, క్రియాశీలకనాయకులతోకలసికడప మహా నాడు ప్రతినిధుల సభకు తరలి వెళ్లారు. రెండవ రోజు ఆరు మండలాల నుండి తెలుగుదేశంపార్టీకుటుంబ సభ్య లు,యువత, రైతులు, కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తునమహానాడుకు హాజరుకావాలని వారిని తరలించడానికి మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, గ్రామ కమిటీ, బూత్ కమిటీ సభ్యులు పూర్తి సహకారం అందిం చాలని సూచనలు చేశారు. అదే విధంగా తంబళ్లపల్లె నియోజ కవర్గంలో మన పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలుప్రతిగ్రామంలోపండుగ వాతావ ణం లో నిర్వ హించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆయనవెంట పారిశ్రామిక వేత్త మంత్రి గిరిధర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, తరుగుశివారెడ్డి,మండలకన్వీనర్లు రెడ్డప్పరెడ్డి, వైసీసురేంద్ర,తులసీదర్నాయుడు, గుత్తికొండ త్యాగరాజు, విశ్వనాథ్ రెడ్డి,మల్లికార్జున, కన్నెమడుగు బాబు నియోజకవర్గంలోని మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో శెట్టిపల్లి విఆర్ఓ మృతి



**సంబేపల్లి మేజర్న్యూస్:** సంబేపల్లి మండలం శెట్టిపల్లి విఆర్ఓగా పనిచేస్తున్న సంజీవయ్య అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందినట్లు వారి కుటుంబీకులు తెలిపారు. అన్నమయ్య జిల్లా,రాయచోటి మండలం శిబ్యాల గ్రామానికి చెందిన సంజీవయ్య శెట్టిపల్లి గ్రామ విఆర్ఓ గా విధులు నిర్వహిస్తుండేవారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కడపలోని రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈయన అంత్యక్రియలను వారి స్వగ్రామమైన శిబ్యాలలో మంగళవారం నిర్వహించారు. ఇతనికి ఇరువురు కుమారులు ఇరువురు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

## వీఆర్వో భౌతికకాయానికి నివాళులు అర్పించిన ప్రసాద్బాబు




**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :** రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామం సిద్ధారెడ్డిగారిపల్లెలో శెట్టిపల్లె గ్రామం వీఆర్వోగా పనిచేస్తున్న శిబ్యాల సంజీవయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

# సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్పై ఎంపీడీవోకు వినతి

**వీరబల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేటనియోజకవర్గం.వీరబల్లి మండలం సచివాలయంలోపనిచేస్తున్నవెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్నపై పనులకోసం వెళ్లిన వారిపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తుందని ఎంపీడీవో నూర్జహాన్ కు వీరబల్లి వాసి శివకుమార్ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో పొజిషన్ సర్టిఫికెట్ కోసం వెళ్లగా కావాలని అడిగి నందుకు దురుసుగా ప్రవర్తించడంతోపాటు ఇస్తారాజ్యంగా మాట్లా డిందని ఇవ్వను ఏం చేసుకుంటారు పో అన్నట్లు తెలిపారు.వీఆర్వోపంపారు అని చెప్తే కూడా చూడకుండా ఇస్తా రాజ్యాంగ మాట్లాడిందని తెలిపారు.నేనుఇవ్వనుఎవరితో చెప్పుకుంటావో చెప్పుకో అంటూ తనపై ఆగ్రహం వ్యక్తంచేసిందని తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్నపైచర్యలు తీసుకోవాలని లేదు యడల జిల్లా అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళుతున్నట్లు శివకుమార్ తెలిపారు.




# ఘనంగా ఎంపిపి రాజన్న జన్మదిన వేడుకలు




**వీరబల్లి మేజర్న్యూస్ :** వీరబల్లి మండలం ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు వీరబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసిపి నాయకుడు కసిరెడ్డి శ్రీరాములురెడ్డి ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, రొట్టె పంపిణీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు శ్రీరాములురెడ్డి పండ్లు పంపిణీ కార్యక్రమంచేపట్టడంఅభినందదగ్గ విషయమని విఆర్డియెస్ సురేంద్రారెడ్డి అన్నారు. ప్రజా నాయకుడు రాజన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరు ప్రుకోవాలని ఆకా క్షించారు. అనం తరం ఈడిగ పల్లిలో రాజన్న యువత పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ మనీషా, విఆర్డియెస్ సురేంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,శివరామక్రిష్ణ గౌడ్, జగిలి రవిబాబు, చిన్నరెడ్డి, శ్రీకాంత్, వెంకటరామిరెడ్డి, ప్రసాద్, మహబూబ్ బాష, నాగయ్య, రాజేష్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే కఠినచర్యలు

– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హెచ్చరిక – కలెక్టర్ ఆదేశాలతో అక్రమ ఇంటిని కూలగొట్టిన రెవెన్యూ అధికారులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రభుత్వ విధుల్లో ఉన్న వారిపై దాడులు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హెచ్చరించారు.ఈ మేరకు మంగళవారంఆయన ఒక ప్రకటనను జారీ చేశారు.వివరాల్లోకి వెళితే మదనపల్లి రూరల్ పరిధిలోని కోళ్లబైలు – 2 నందు 8వ వార్డు సభ్యుడు జి.సోమశేఖర్ సర్వే నెంబర్ – 633లో అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకున్నారు.ఇతను వైయస్ఆర్సీపీ పార్టీ వార్డు మెంబరుగా ఉన్నారు.సదరు ఇంటిని సరైన పత్రాలు లేకుండా ఆన్లైన్లో ఇంటి పన్ను నమోదు చేయాలని 26న సోమవారం డిజిటల్ అసిస్టెంట్ కు చెప్పారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకున్నారని,సరైన ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వనందున ఆన్లైన్ నందు ఇంటి పన్ను కింద ఎంట్రీ చేయడానికి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ వి.మోహన్ వ్యతిరేకించారు.దీంతో సదరు వైఎస్సార్సీపీకి చెందిన వార్డు సభ్యుడు సోమశేఖర అసభ్య పదజాలంతో డిజిటల్ అసిస్టెంటును దూషిస్తూ అతనిపై దాడి చేసి కొట్టడం జరిగింది.ఈ విషయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి దృష్టికి వెళ్ళింది.అలాగే ప్రభుత్వ విధుల్లో ఉన్న ఉద్యోగిపై వైయస్సార్సీపికి చెందిన వ్యక్తి దాడి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా వెళ్ళింది.ఈ అంశాన్ని ప్రభుత్వం కూడా సీరియస్ గా తీసుకుంది.ఉద్యోగిపై దాడి చేసిన సదరు వార్డు సభ్యుడు జి.సోమశేఖరపై వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ మేరకు ఎఫ్ఐఆర్ నెంబర్ 138/2025తో ఐపిసి సెక్షన్ 323 మరియు 324,353,506కింద అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది. అంతేగాక కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించుకున్న ఇంటిని కూడా మంగళవారం రెవిన్యూ అధికారులు జేసిబితో పూర్తిగా నేలమట్టం చేసి తొలగించారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని విధి నిర్వహణలో ఉన్న వారిపై దాడులు చేయడం,అసభ్య పదజాలాన్ని ఉపయోగించడం చట్టపరంగా నేరం.ఏదైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి.అంతేతప్ప అసభ్య పదజాలాన్నిఉపయోగించడం,దాడులు చేయడం సహేతుకం కాదని,ఇలాంటి వాటిని ఎంత మాత్రం సహించమని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వేసవి విజ్ఞాన సమ్మర్ క్యాంప్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో గ్రంధాలయం నందు గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళ వారం వేసవి విజ్ఞాన సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు గ్రంధాలయాలు వాటి ప్రాముఖ్యత ఉపయోగాల గురించి గ్రంథాలయ అధికారి వివరిస్తూ గ్రంధాలయంలో చిన్న పిల్లల దగ్గర నుండి కళాశాల విద్యార్థులు వరకు చదువర్ల నుండివచ్చిన విద్యార్థునులు సైతము వారికి తగినట్లు లిపిలో పుస్తకములు కలవు అని అన్నారు. చదువు అర్థమయ్యే రీతిలో బొమ్మల రూపమున పిల్లలకు చిన్న చిన్న నీతి కథలు విద్య పూర్తి చేసిన వారికి ఉద్యోగార్జనకై కావలసిన పుస్తకములు ఆధ్యాత్మిక చింతన కలిగిన వారికి భక్తి గ్రంథములు సాహితీ ప్రియులకు వ్యాకరణము శతకములు కవితలు నవలలు సైన్స్ చరిత్రలు చిత్రలేఖనం వైద్య గ్రంథములు పలు అంశములతో కూడిన గ్రంథములు మన గ్రంథాలయం నందు లభించునని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికీ వీటి ద్వారా జ్ఞానం పెంపొందించుకొనుటకు ఉద్యోగ సాధనకు పలు రకాలుగా గ్రంథములు కలిగియున్నది మన గ్రంధాలయం అని తెలిపారు.చరిత్రలో మొట్ట మొదటిగా ఈ గ్రంథాలయ స్థాపనకు మన కర్నూలు జిల్లా వాసి గాడిచర్ల హరి సర్వోత్తమరావు అయ్యంకి వెంకటరమణయ్య మాడపాటి హనుమంతరావు మున్నగు గ్రంధాలయోద్యమకారుల ద్వారా ఈ గ్రంథాలయాలు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని నా విన్నపం. గ్రంథాలయమునకు విచ్చేసి వేసవి విజ్ఞాన శిబిరములను చక్కగా వినియోగించుకోవాలని కాలయాపన చేయరాదని ఆయన కోరారు. తదనంతరం ఉత్సాహాన్ని పెంచేందుకు పిల్లలుకు విద్యార్థులకు చెస్ గేమ్ ను నిర్వహించారు.



# డిజిటల్ అసిస్టెంట్ వి.మోహనపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

– సీపీఐ నాయకుల డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సోమవారం కోళ్లబైలు –2 పంచాయతీ సచివాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి డిజిటల్ అసిస్టెంట్ పై దాడి చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళిలు డిమాండ్ చేశారు.ఆ మేరకు మంగళవారం సీపీఐ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం అదే పంచాయతీ వార్డ్ మెంబరు సోముతోపాటు కొంతమంది తన అనుచరులతో సచివాలయ కార్యాలయములో విధి నిర్వహణలో ఉన్న వి.మోహనపై విచక్షణ కోల్పోయి చెప్పులకాళ్లతో తన్ని,చేతులతో బాది విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరచి,చంపుతామని బెదిరించిన వార్డు మెంబరు సోము మరియు అతని అనుచరులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని,స్థానిక పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు పట్టించుకోలేదని నిన్నటి రోజున ఎటువంటి ఆధారాలు లేని అక్రమంగా నిర్మించుకున్న ఇండ్లకు ఇంటిపన్ను విషయమై తాను వార్డు మెంబరునని ఏమీ ఆధారాల్లేని ఇండ్లకు ఇంటి పన్ను వగైరాలు చేసి ఇవ్వాలని ఒత్తిడి చేసి,తన మాట విన్నందుకు తన అనుచరులతో



సచివాలయంలోనికి ప్రవేశించి దాడి చేసి గాయపరచిన వార్డు మెంబరు సోము అతని అనుచరులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని నీతి,నిజాయతీ గల ప్రభుత్వ ఉద్యోకులకు రక్షణ కల్పించాలని వీరినుండి వి.మోహన అతని కుటుంబానికి రక్షణ కల్పించాలని, మదనపల్లి నియోజకవర్గంలో సచివాలయాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులురెడ్డి,బాలు,మహేష్,నగేష్,మోహన్‌తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసినసత్యమ్మ తల్లి గంగ జాతర



**కలికిరి మేజర్‌న్యూస్:** సత్యమ్మ తల్లి గంగ జాతర విజయవంతంగా ముగిసిందని ధరణి హోటల్ అధినేత,సత్యమ్మ తల్లి ఆలయ అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి కోటలో స్వయంభుగా వెలసిన మహిమలు గల తల్లి శ్రీ సత్యమ్మ తల్లి గంగ జాతర అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. ఈ జాతరకు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, యావన్మంది అమ్మవారి భక్తులకు ఆదివారం రాత్రి అమ్మవారు గ్రామ పురవీధుల్లో ఊరేగింపు కు సహాయసహకారాలుఅందించిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ చైర్మన్ పేరు పేరునా కృతజ్ఞతలుతెలిపారు.అభిషేకం, దీలు, బోనాలు,సమర్పించినభక్తులకు, గాబు కూడు ఉత్సవం లో పాల్గొన్న భక్తులకు, సోమవారం మద్యాహ్నం తమ విందు ఆతిథ్యం స్వీకరించి ఆశీర్వదించిన ఆలయ పూజారులు, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మీడియా మిత్రులు, వివిధ గ్రామాల అశేష భక్తులు, మంగళ వాయిద్యాల బృందం సభ్యులు, బళ్లారి డ్రమ్స్ సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ సత్యమ్మ తల్లి ఆశీస్సులు ప్రతిఒక్కరికీ ఉండాలని ఆకాంక్షించారు.

# మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం సమీపంలో మంగళవారం తొలి రోజు జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి సంబేపల్లి నుండి మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి మాజీ సర్పంచులు గోపాల్, శశిధర్ రెడ్డి, అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్ మండల టిడిపి నాయకులు నూరేకరాల రంగారెడ్డి, గోపీనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుబ్బరాజు యాదవ్,బొడ్డు భాస్కర్ మల్లు అమరనాథరెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ఎంతో శ్రద్ధగా విన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారన్నారు. బడుగు బలహీన వర్గాల కోసమే నందమూరి తారక రామారావు టిడిపినిస్థాపించారన్నారు.కార్యకర్తలు అభిమానులునాయకులసహకారంతో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉందన్నారు. 28 29 తేదీలలో జరిగే మహానాడును జయప్రదం చేయాలని ఆకాంక్షించారు.

# ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**నందలూరు మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ జన్మదిన వేడుకలు రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డా. అరిగె రాంప్రసాద్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులూ, కార్యకర్తలుకుంపిణిపురంలోనివరాహ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని పేషంట్ల కు బ్రెడ్లు, ఆపిల్ పండ్లు వితరణ చేయడం జరిగింది. బస్టాండ్ కూడలి వద్ద పేదలకు ఉచిత అల్పాహార వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు చుక్కా శ్రీనివాసులు, శివారెడ్డి, విఠల్ స్వామి, ప్రసాద్, మండెం నాగేంద్ర, మురళి, జయకుమార్ రెడ్డి, సుబ్బయ్య, మహేష్, రమణ గౌడ్, హర్ష, అనిల్ కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.



# నేడు మదనపల్లెలో యోగాంధ్ర కార్యక్రమం

– ప్రతిష్టాత్మక ఏర్పాట్లు చేసిన అధికారులు – ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నేడు మదనపల్లి బీటీ కాలేజీ మైదానంలో నిర్వహించే మెగా యోగా కార్యక్రమానికి అన్నిఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.మదనపల్లె బెంగళూరు రోడ్డులోని బీటీ కళాశాల మైదానంలో యోగా కార్యక్రమానికి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈనెల 28న అక్కడ నిర్వహించనున్న మెగా యోగ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో వివిధ అంశాలలో చర్చించారు.మైదానంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని,తాత్కాలిక మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలన్నారు.యోగా చేయడానికి అనువుగా మైదానంలో మ్యాట్ ఏర్పాటు చేయాలని,వచ్చిన వారందరికీ త్రాగునీటి ఏర్పాట్లు తప్పని సరిగా ఉండాలన్నారు.శిక్షకులు చెప్పే యోగ ఆసనం అందరికీ విన పడేలా మైక్ ఏర్పాటు చేయాలన్నారు.ఇందులో పాల్గొనే అంగన్వాడి టీచర్లు,వర్కర్లు,హెల్పర్లు, ఏఎన్ఎంలు,మెడికల్ అధికారులు, ఆశాలు క్రమశిక్షణతో సంఘటితంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికారులుఅవగాహనకల్పించాలన్నారు.ముఖ్యంగా ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ,చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు. అనంతరంవివిధఅంశాలలోచర్చించి తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలోజాయింట్‌కలెక్టర్‌ఆదర్శ్‌రాజేంద్రన్,సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,మున్సిపల్‌కమిషనర్ ప్రమీల,తహసిల్దార్ ధనుంజయులు,ఆర్ అండ్ బి,ఆర్ డబ్ల్యు ఎస్, డిఆర్డిఏ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లంకమల అభయారణ్యంలో కూంబింగ్

సిద్దవటం రేంజర్ కళావతి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** లంకమల అభ యారణ్యంలోని సిద్దవటం రేంజ్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలలో కూంబింగ్ నిర్వహించినట్లు సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. స్థానిక సిద్ధవటం అటవీశాఖ కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాలతో సిద్దవటం రేంజ్ లోని కొం దూరు, గొల్లపల్లి, సిద్ధవటం, రోళ్ళబోడు బీట్ల నందు సమస్యాత్మక ప్రాంతాలలో సోమ, మంగ్ల, బుధ వారాలలో మూడు రోజుల పాటు కూంబింగ్ నిర్వహించను న్నమన్నారు. కూంబింగ్ చర్యలో భాగంగా అటవీ సంపద తరలిపోకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నా మన్నారు.పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే గ్రామ ప్రజలు తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు మధు, పెంచల రెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న మధ్య దళారులను అరికట్టాలి

సిఐటియు ఏపీరైతు సంఘం డిమాండ్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు లో ప్రైవేట్ మామిడికాయల మార్కెట్ మండీలు, రైతుల పండించిన పంటలకు, ధర లేక, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, జిల్లా కలెక్టర్, ప్రభుత్వం జోక్యం చేసుకొని, గిట్టుబాటు ధర కల్పించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, ఏపీ రైతు సంఘం (ఏఐకేఎస్ )మండల కన్వీనర్, టీ. సుభాన్, కోడూరు సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ కోడూరులో 70 మండిలు ఉండగా, 40 మాత్రం సరుకు కొను గోలు, అమ్మకాలుచేస్తున్నారన్నారు.ఇక్కడికిసరుకు, కోడూరు, ఓబులవారిపల్లి, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాల్లోని నియోజకవర్గంలోని, ఐదు మండలాల నుండి వస్తుందన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రైవేటు మ్యాంగో జ్యూస్ ఫ్యాక్టరీలు, దాదాపు 200 దాకా ఉన్నాయన్నారు. వారు సిండికేట్‌ఐ గతంలో ఉన్న ధరల కన్నా సగానికి సగం తగ్గించి వేశారని, వీటి పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, వాటి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల న్నారు.నేడు పులిహర మామిడికాయలు టన్నుఐదు వేలు రూపాయల కొనుగోలు చేస్తున్నారని, గతంలో 15 వేలరూపాయలు ఉండేదన్నారు. తోతపురి, బెంగళూరు కాయలు టన్ను 7000 కు కొనుగోలు చేస్తు న్నారని, గతంలో 20 రూపాయలు కొనుగోలు చేశారన్నారు. రుమాని పది రూపాయలు, బెనిష, కిలో 15,రూపాయలు ఉందన్నారు. గతంలో 30 రూపాయలు పైన ఉండేదన్నారు. నాటు, ఆరు రూపాయలు, కొనుగోలు చేస్తున్నారన్నారు. నీలం ఇంకా కోతకు రాలేదు అన్నారు. ఫ్యాక్టరీ ధర బట్టే, వ్యాపారస్తులు బయట మార్కెట్ రెండు, నాలుగో రూపాయలు ఎక్కువ పెడతారన్నారు. ఈ ఏడాది మామిడి కాపు తక్కువ ఉందన్నారు, ధర పెరగాల్సి ఉందన్నారు. కానీ మధ్య దళారులు, ధర పెట్టడం లేదన్నారు. మండి దళారులు, రైతుల నుండి సరుకు అమ్మినందుకు, ఐదు శాతం కమిషన్ తీసుకుంటారని తెలిపారు. ఇది చాలా అన్యాయం అన్నారు. రైతుల నుండి మూడు రూపాయలు, వ్యాపారస్తులు నుండి రెండు రూపాయలు, గతంలో ఉండేదని, దాన్ని తిరిగి పునరుద్ధరించాలన్నారు. సూటు, తోపు పేరుతో టన్నుకి 40 కేజీలు రైతుల నుండి తీసుకొని వ్యాపారస్తులకు ఇస్తు మోసం చేస్తున్నారన్నారు. మామిడి రైతు అన్ని రకాల వస్తువులు ధరల పెరిగాయి అన్నారు. ట్రాక్టర్ దుక్కెలు, కూలీలు ఖర్చులు, ఎరువులు, మందులు రైతు వాడే ట్రాక్టర్ స్పేర్ ధరల పెరగడం, జీఎస్టీ వేయడం, రైతులకు భారమైందన్నారు. తవ్వకం కూలీలు ఖర్చు,కోత కూలీలు, రోజు కూలీలు 500 ఒకరికి, సరుకు ట్రాన్స్పోర్ట్, లోడ్ చేసినందుకు కూలి ఖర్చు , టన్నుకు 350 రూపాయలు ఇవ్వాల్సిందన్నారు. మామిడి రైతు పెట్టిన పెట్టుబడి, రావడంలేదని, రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో, రైతు గిట్టుబాటు లేక, సబ్సిడీ లేక, జ్యూస్ ఫ్యాక్టరీ, యాజమాన్లు, మధ్య దళారులు,వలన దోపిడీకి గురవుతున్నారు అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని మార్క్ పెడ్ ద్వారా, గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కడపలోజరుగుతున్నటిడిపిమహానాడులో మామిడి, బొప్పా యి, అరటి, ఇతర రైతుల సమస్యలపై చర్చించి న్యాయం చేయాల న్నారు. కోడూరులో మూసివేసిన అప్స జ్యూస్ ఫ్యాక్టరీ తెరిపించాలని, ఒక భారీ పండ్ల జ్యూస్ పరిశ్రమ, ప్రభుత్వ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు మండలంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి జరిమాన..

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రానికి చెందిన రామ్మూర్తి 2018 లో తంబళ్లపల్లి మేజిస్ట్రేట్ కోర్టులో బెంగళూరుకు చెందిన లోక్ నాద రెడ్డి చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశారు. ఈ కేసు పై విచారణ పూర్తయి మంగళవారం మెజిస్ట్రేట్ ఉమర్ ఫరూక్ లోక్ నాథ్ రెడ్డికి రూ 14,90,000 జరిమానాతో పాటు కోర్టు ఫీజుల కింద రూ 10 వేలు రామ్మూర్తి చెల్లించాలని తీర్పు చెప్పారు.

# మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం నేరం

**నందలూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు నందలూరు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి నంద లూరు మండలం లో మంగళవారం వాహ నాలను తనిఖీ నిర్వహించడం జరిగింది. అందులో మైనర్ పిల్లల వాహనాలు నడిపే వారిని ఆపి వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి మైనర్ పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వారు విడుదలచేసినసూచనలు, సలహాలు గురించి క్లుప్తంగా వివరించారు. మైనర్ లకు వాహ నాలు ఇవ్వరాదని అలా ఇస్తే తల్లిదండ్రులకు జరిమానా విధించడం జరు గుతుందని ఎస్ ఐ తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని ప్రజలను కోరారు.



# మహానాడులో సందడి చేసిన ముక్కా రూపానందరెడ్డి

పలువురితో ఆత్మీయ సంభాషణలు – రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయకులతో ముచ్చట్లు – మహానాడు సాక్షిగా భవిష్యత్తుపై భరోసా



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన మహానాడు పండుగ కడప లో జరుగుతున్న సందర్భంగా ఈ పండుగలో రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్, కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సందడి చేశారు. కడపలో అంగరంగ వైభవంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు-2025 కార్యక్రమంలో ఇంచార్జ్ ,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు.టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లిమహానాడులి కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ మరియు మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి ముక్కా రూపానంద రెడ్డి సభాశిస్సులయ్యారు. మహానాడు మొదటి రోజు సంతోషకరంగా, సమర్ధవంతంగా నిర్వహించబడిందనీ, పార్టీ లక్ష్యాలు, ప్రజల సంక్షేమంపై అధినేత మాట్లా డారనీ,ఈ మహానాడు ద్వారా టీడీపీకి కొత్త ఉత్సాహం వచ్చిందని.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు భవిష్యత్ కార్యా చరణపై చర్చించి భవిష్యత్తులో చేయాల్సిన అభివృద్ధి పనులు, పార్టీ పటిష్టతపై చర్చించే అవకాశంఉందని ముక్కా రూపానందరెడ్డి తెలియజేశారు.







